## బాలికతో అసభ్యకరంగా ప్రవర్తించిన వ్యక్తికి 20 ఏళ్ల జైలు

గణపురం, అక్టోబర్ 16 : మండలంలోని గాంధీనగర్ గ్రామానికి చెందిన బాలికతో అసభ్యకరంగా ప్రవర్తించి బ్లాక్‌మెయిల్ చేసిన నిందితుడు కీర్తి నరేశ్‌కు భూపాలపల్లి కోర్టు 20 ఏళ్లు జైలు శిక్ష విధించినట్లు ఎస్సై మచ్చ సాంబమూర్తి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. వివరాల్లోకి వెళ్తే.. గత సంవత్సరం సెప్టెంబర్‌లో గాంధీనగర్ గ్రామానికి చెందిన కీర్తి నరేశ్ అదే గ్రామానికి చెందిన బాలికతో అసభ్యకరంగా ప్రవర్తిస్తూ, సెల్ఫీ ఫొటోలు దిగి, బ్లాక్‌మెయిల్ చేసి, చాటింగ్ చేయాలని వేధిస్తూ, లేకుంటే తనతో దిగిన ఫొటోలు యూట్యూబ్, వాట్సాప్‌ల్లో అప్‌లోడ్ చేస్తానని భయభ్రాంతులకు గురి చేశాడు. అంతటితో ఆగకుండా లైంగికంగా వాడుకున్నాడని బాలిక తండ్రి పోలీసులు ఫిర్యాదు చేశాడు. అప్పటి ఎస్సై మ్యాక అభినవ్ కేసు నమోదు చేసి నిందితుడిని రిమాండ్‌కు తరలించారు. అనంతరం చిట్యాల సీఐ పూర్తి స్థాయిలో విచారణ జరిపి కోర్టులో ఆధారాలు రుజువు చేయగా జడ్జి పీ నారాయణబాబు నిందితుడు నరేశ్‌కు 20 ఏండ్ల జైలు శిక్ష విధించినట్లు ఎస్సై సాంబమూర్తి తెలిపారు. పీపీ విష్ణువర్ధన్‌రావు కోర్టులో వాదన వినిపించగా చిట్యాల సీఐ వేణుచందర్, గణపురం ఎస్సై మచ్చ సాంబమూర్తి, కోర్టు కానిస్టేబుల్ శ్వేత సాక్షులను కోర్టులో హాజరుపరిచారు.

# బీఆర్ఎస్‌లోకి వలసల జోరు

- **యూత్ కాంగ్రెస్ నుంచి బీఆర్ఎస్‌లో చేరికలు**
- **పార్టీలో చేరిన వారికి గులాబీ కండువాలు కప్పిన మంత్రి ఎర్రబెల్లి**


మంత్రి ఎర్రబెల్లి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరిన యూత్ కాంగ్రెస్ నాయకులు

పాలకుర్తి, అక్టోబర్ 16: సీఎం కేసీఆర్, మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు చేపట్టిన అభివృద్ధి పనులకు ఆకర్షితులై వివిధ పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో బీఆర్ఎస్‌లో చేరుతున్నారు. యూత్ కాంగ్రెస్ పాలకుర్తి నియోజకవర్గ నాయకులు, ముదిరాజ్ యువకులు పెద్ద సంఖ్యలో సోమవారం రాష్ట్ర పంచాయతీరాజ్‌శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. మండల కేంద్రంలోని బీఆర్ఎస్ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో పాలకుర్తికి చెందిన కాషాబోయిన సాయి ముదిరాజ్ ఆధ్వర్యంలో జీడీ రామకృష్ణ, మండలంలోని నర్సింగపురం తండాకు చెందిన యూత్ కాంగ్రెస్ నాయకులు బీఆర్ఎస్‌లో చేరారు. తొర్రూరు మున్సిపాలిటీకి చెందిన కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు రాజేశ్, గణేశ్, మురళి, సతీశ్ ఆధ్వర్యంలో 100 మంది మంత్రి ఎర్రబెల్లి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు.వారికి గులాబీ కండువాలు కప్పిన మంత్రి ఎర్రబెల్లి వారిని పార్టీలోకి ఆహ్వానించారు. ఈ ఎన్నికల్లో రాష్ట్రంలో మళ్లీ బీఆర్ఎస్ అధికారం చేపట్టడం ఖాయమన్నారు. తొమ్మిదిన్నరేళ్లుగా బీఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలకు ఆకర్షితులై వివిధ పార్టీల నుంచి పెద్ద ఎత్తున పార్టీలో చేరుతున్నారని ఎర్రబెల్లి తెలిపారు. బూటకపు హామీలతో అధికారంలోకి వస్తామని కాంగ్రెస్ నాయకులు పగటికలలు కంటున్నారని ఎద్దేవా చేశారు. అన్ని వర్గాల సంక్షేమానికి కృషి చేస్తున్న బీఆర్ఎస్‌ను మూడో సారి ఆశీర్వదించాలన్నారు.

**సబ్బండ వర్గాల మద్దతు మంత్రి ఎర్రబెల్లికే..**

పాలకుర్తి నియోజకవర్గంలో అభివృద్ధి, సంక్షేమానికి పాటుపడుతున్న మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావుకు సబ్బండ వర్గాలు మద్దతు పలుకుతున్నాయి. పాలకుర్తిలోని పార్టీ కార్యాలయంలో తొర్రూరు మండలం వెలికట్టె గ్రామ ప్రజాప్రతినిధులు పూర్తి మద్దతు ఫలికారు. పలు గ్రామాలకు చెందిన యువజన సంఘాలు కలిసి మంత్రికి మద్దతు చెప్పారు. అనంతరం ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్‌లో చేరిన వారికి సముచిత స్థానం కల్పిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పసునూరి నవీన్‌కుమార్, ఎంపీపీ నల్ల నాగిరెడ్డి, తొర్రూరు జడ్పీటీసీ మంగళంపల్లి శ్రీనివాస్, పార్టీ అధ్యక్షుడు దేవేందర్‌రావు, సర్పంచ్ రాములు, రవి, మాజీ సర్పంచ్‌లు దామోదర్‌రావు, శ్రీనివాస్, పాల్గొన్నారు.

**వీరసోములు మృతదేహానికి మంత్రి ఎర్రబెల్లి నివాళి**

పాలకుర్తి మండలం బమ్మెర గ్రామంలో బీఆర్ఎస్ నాయకుడు సుగురు వీరసోములు అనారోగ్యంతో మరణించారు. సమాచారం తెలుసుకున్న మంత్రి ఎర్రబెల్లి సోమవారం మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. మృతుడి కుటుంబానికి అండగా ఉంటామన్నారు. ఈకార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పస్నూరి నవీన్‌కుమార్, మండల ప్రధాన కార్యదర్శి మాచర్ల ఎల్లయ్య, రైతుబంధు సమితి మండల కోఆర్డినేటర్ దార శంకరయ్య, ఉపసర్పంచ్ శివరాత్రి సుధాకర్, బీఆర్ఎస్ శాఖ కార్యదర్శి జోగు గోపీ, మాజీ అధ్యక్షుడు రంగినేని సత్యనారాయణ, యూత్ ప్రధాన కార్యదర్శి జంపాల రాజు, మంద ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## దారి దోపిడీ ముఠా అరెస్టు


నిందితుల అరెస్ట్ చూపుతున్న పోలీసులు

హసన్‌పర్తి, అక్టోబర్ 16 : హైవేలపై రాత్రి వేళల్లో దోపిడీలకు పాల్పడుతున్న ముగ్గురిని హసన్‌పర్తి పోలీసులు సోమవారం అరెస్టు చేశారు. కాజీపేట ఏసీపీ డేవిడ్‌రాజ్, సీఐ గోపి కథనం ప్రకారం.. పరకాల మండలం కామారెడ్డిపల్లికి చెందిన తిక్క యశ్వంత్ (22), కరీంనగర్ జిల్లా జమ్మికుంట మండలం శాయంపేటకు చెందిన దారంగుల అంజీ(24), హనుమకొండ బాలసముద్రానికి చెందిన కుమ్మరి రాజేశ్ (24) ముఠాగా ఏర్పడ్డారు. రెండు రోజుల క్రితం హసన్‌పర్తి చెరువు కట్ట వద్ద ఉన్న ఇండియన్ ఆయిల్ పెట్రోల్ పంప్ సిబ్బంది నిద్రిస్తున్న సమయంలో సెలఫోన్లు చోరీ చేశారు. సిబ్బంది ఫిర్యాదుతో కేసు నమోదు చేసి పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు. సెంట్రల్ జోన్ డీసీపీ బారి పర్యవేక్షణలో కాజీపేట ఏసీపీ డేవిడ్‌రాజ్ నేతృత్వంలో హసన్‌పర్తి సీఐ తుమ్మ గోపి ఒక స్పెషల్ టీమ్‌ను ఏర్పాటు చేశారు. సోమవారం హసన్‌పర్తి చెరువు కట్ట వద్ద పోలీసులు వాహనాలను తనిఖీ చేస్తుండగా, బైక్‌పై ముగ్గురు వ్యక్తులు వస్తూ పోలీసులను చూసి పారిపోతుండగా వెంబడించి పట్టుకున్నారు. వారిని విచారించగా రెండు నెలల పరిధిలో ఔటర్‌రింగు రోడ్డు కోమటిపల్లి టోల్ ప్లాజా వద్ద లారీ అద్దాలు పగులగొట్టి నిద్రిస్తున్న డ్రైవర్ పాకెట్‌ను కట్ చేసే క్రమంలో అతడు లేవడంతో రాళ్లతో దాడి చేసి పారిపోయామని చెప్పారు. రూ.3 వేల నగదు, సెల్‌ఫోన్ దొంగిలించామని, ఓఆర్ఆర్‌పై మరో లారీని ఆపి డ్రైవర్‌ను కొట్టి అతడి వద్ద ఉన్న రూ.30వేలను ఎత్తుకెళ్లినట్లు ఒప్పుకున్నారు. ముగ్గురిపై కేసు నమోదు చేసినట్లు ఏసీపీ తెలిపారు. కేసును చేదించిన సీఐ గోపి, ఎస్సై రాజు, ఏఎవో సల్మాన్‌పాషా, ఐటీ కోర్ టీం నగేశ్, క్రైమ్ కానిస్టేబుల్ క్రాంతి, మధును సీపీ అభినందించారు.

# బీఆర్ఎస్ పాలనలోనే పేదలకు సంక్షేమ ఫలాలు

**పోరాడి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన సీఎం కేసీఆర్ ఎంతగానో అభివృద్ధి చేస్తున్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను నెరవేర్చారు. ఇప్పుడు కూడా మరికొన్ని సంక్షేమ పథకాలపై మాట ఇచ్చారు. మళ్లీ అధికారంలోకి వచ్చాక మరికొన్ని సంక్షేమ పథకాలు అమలు చేస్తామని తెలుపడంపై పలువురు హర్షం వ్యక్తం చేశారు. సార్ మాట తప్పరని వారు పేర్కొన్నారు. ఈ సందర్భంగా సోమవారం జనగామలో జరిగిన బీఆర్ఎస్ ఎన్నికల బహిరంగ సభకు హాజరైన కొందరు 'నమస్తేతెలంగాణ'తో మాట్లాడారు. -దేవరుప్పల, అక్టోబర్ 16**

### కేసీఆర్ సార్ మాట తప్పరు..



సీఎం కేసీఆర్ రూ.400కే వంట గ్యాస్ సిలిండర్ ఇస్తనంటుండు. గృహిణులకు ఇది భరోసా. గ్యాస్ పైసల్ పెట్టిపెట్టి యాస్టకొస్తుంది. మూడేండ్ల నుంచి కేంద్ర ప్రభుత్వం పెంచుడే పెంచుడు. ఈతీరుగ పెంచుతే ఎవరికైనా కష్టమే. కేసీఆర్ సార్ మేనిఫెస్టోలో గ్యాస్‌కు సబ్సిడీ ఇస్తమన్నరు. ఇది శుభవార్త. దీంతోటి ప్రజలు కేసీఆర్ వెంటే ఉంటరు. సార్ మాట చెప్పిండంటే చేసితీరుతరు. మహిళలకు అనేక పథకాలు ఇస్తుండు. 'కల్యాణలక్ష్మి' సాయం పెంచుతనంటుండు. పేదకుటుంబాల్లో ఆడబిడ్డలు ఉన్న వారికి ఊరట. గర్భిణి మొదలు ప్రసవం వరకు అన్ని ఉచితంగా జరుగుతున్నయ్. కేసీఆర్ కిట్ ఇస్తుండు. ఈ సౌలత్ చాలు పేదలకు, గతంలో ఆడపిల్ల గర్భం దాల్చితే లక్షలు చేతుల పట్టుకోవాల్సిందే. ఇప్పుడాపరిస్థితి తారుమారైంది. నర్సింగ్ హోంలు మూతపడ్డయి. గవర్నమెంట్ దవఖానలంటె నమ్మకం పెరిగింది.

–భైరోజు అనూష, నర్మెట

### కాంగ్రెస్ గెలిస్తే ఒడ్లు పండవ్..



కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ఎగుసానికి మూడు గంటల కరెంటు ఇస్తమని రేవంత్‌రెడ్డి చెప్పిండు. అదే జరుగుతె. ఇగ ఒడ్లు పండవ్.. గొడ్లు బతుకవ్.. కేసీఆర్ జమానా వచ్చినాంక ఊళ్లళ్ల పుష్కమైన నీళ్లు, కరెంటు ఉంటుంది. నాలుగు మెతుకులు తింటున్నం. కంటినిండ నిద్ర పోతున్నం. మళ్ల కాంగ్రెస్ వస్తే మునుపటి పాటే. గుడి దీపమే గతి. బావుల కాడ కరెంటు కావలికాయక తప్పదు.నాకు మూడెకురాల భూమి ఉంది. బోరు పుల్లు పోస్తది. నా భూమిలనే నీళ్ల కాలువ వచ్చింది. కాలువ నీళ్లు పారుతయ్. ఇంత మంది పాలన వదిలి మళ్ల బోల్తాపడుతమా. కాంగ్రెస్‌ను రానివ్వం.తప్పిదారి వస్తె కరెంటు కండ్ల చూడం. రైతులారా జర భద్రం. ఇప్పడే సాదు మీదికి వచ్చినం. ఆగం కావద్దు. ఆలోచించి మన కోసం పనిచేసే బీఆర్ఎస్‌కే ఓటేయాలె.

– ముక్కెర జగన్నాథం, గానుగుపహాడ్

### కాంగ్రెస్‌వి జూటాకోర్ మాటలు..



కాంగ్రెస్ పార్టీవి జూటాకోర్ మాటలు. వాళ్లు ఏలుతున్న రాష్ట్రాలల్ల ఇయ్యని పింఛను తెలంగాణలో ఇస్తమని రేవంత్ నోట చెప్పితే జనం నమ్ముతరా. సీఎం కేసీఆర్ పింఛను రూ. 5 వేలు చేస్తనంటుండ్రు. నమ్మకం అనిపిస్తుంది. ఆయన మాట చె ప్పిండంటే ఇచ్చితీరుతడు. రుణమాఫీ అన్నడు ఇచ్చిండు. చెప్పనివి చేసిన పుణ్యాత్ముడు. నోట చెప్పినయ్ తప్పడు. ఈ సారి గెలిపిస్తం. నీళ్లొచ్చియ్, కరెంటు ఉంది. తాగడా నికి ఇంటింటికీ నల్లా పెట్టిం డు. ఇంత సౌలత్ చేసిన ముఖ్యమంత్రి ఎనుకట ఎవరినీ చూడలే. ఈ సారి ఇచ్చిన హామీలు ప్రజలకు మేలు చేసేటివి. 'రైతుబంధు' పెంచుడు మేలు చేస్తది. పేద మహిళలకు సౌభాగ్యలక్ష్మి పథకంలో రూ. 3 వేల పింఛను అన్నడు. సన్నబియ్యం ఇస్తనంటుండు.

– కంతి ఎల్లయ్య, వెల్దండ, నర్మెట

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

**మీ ఆదాయం, మీ చేతుల్లో**

★అందరు ఉన్న స్థితి నుండి ఉన్నతి స్థితికి చేరాలనుకునే వారికి శుభవార్త, పార్ట్/ ఫుల్ టైం పనిచేస్తూ నేలకు 50 వేల నుండి 1లక్ష వరకు సంపాదించుకునే అవకాశం. సంప్ర: 9848931457. NTW-00

**WANTED**

★రామకృష్ణ గ్రూప్ Hyd, VJA శ్రీమంతుల ఇండ్లలో వృద్ధుల సేవకు, బేబి కేర్, ఇంటి/ వంటపని చేయుటకు వర్కర్స్ కావలెను. భో|| + వ|| + జీతం: 15–22 వేలు. ఏజెంట్లకు 5000/– కమీషన్. ఫోన్: 9281452833, 9281452844. NT-320501

**HMDA అప్రూవ్డ్ ప్లాట్లు**

★దసరా స్పెషల్ ఆఫర్! 5 గ్రా గోల్డ్ ఫ్రీ HMDA పరిధిలో ఇప్పుడే ఇల్లు కట్టుకొని ఉండటానికి తక్కువ ధరలోనే రెరా అప్రూవ్డ్ ఓపెన్ ప్లాట్స్ బ్యాంక్ లోన్, స్పాట్ రిజి: 8639545438. NT-320354

**CHANGE OF NAME**

★I, Almin, Abuwani, S/o. Madat Ali Abuwani, H.No. 8-8-54, Khojamohalla, Warangal-506002, Changed my name and shall hereafter be known as Almin Madat Ali Abuwani. NT-6211

**VEHICLES FOR SALE**

TATA ACE FACE LIFT HT/ USED/ 2017 TS29T1839, ASHOK LEYLAND DOST RLS FSD BS IV/ USED/ 2017 TS07UE2970, HONDA CB SHINE/ NEW/ 2019 TS03EW7996, BAJAJ PULSAR NS 200/ NEW/ 2020 TS03ALTR9057, BAJAJ PULSAR NS 125/ NEW/ 2022 TS24KTR6264, HONDA CB SHINE DISC/ NEW/ 2022 TS24JTR7747, YAMAHA MT 15/ NEW/ 2022 TS26G7492, Hero Glamour XTEC/ NEW/ 2022 TS25G1471, SUZUKI GIXXER/ NEW/ 2022 UR, HONDA ACTIVA 6G/ NEW/ 2022 TS24G7946, HONDA CB SHINE DISC/ NEW/ 2023 TS24LTR4357, HERO PASSION XTEC/ NEW/ 2022 TS24H2703, BAJAJ PULSAR 150 DTS-I (ABS)/ NEW/ 2020 TS03FD4919.

KANAKADURGA FINANCE LTD
Cell: 9100068945

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
అతి తక్కువ ఖర్చు
అత్యధిక ప్రచారం

**గమనిక**

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే
ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే
ప్రకటనల విభాగం : 9182777552

| HANAMKONDA | WARANAGAL |
| --- | --- |
| 9182777563 | 9182777556 |
| 9182777618 | 9182777557 |
| 9182777213 | 9182777558 |

JAYASHANKAR BHUPALPALLY - 9182777559
MULUGU - 9182777135
MAHABUBABAD - 9182777554
JANGAON - 9182777565